# జనాభా

1. భారత్‌లో కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను ప్రారంభించిన సంవత్సరం?

**జ:1952**

2. భూమిపై పుట్టే ప్రతిబిడ్డా ఒక అభివృద్ధి కారకం అని వ్యాఖ్యానించినవారు?

**జ:ఎడ్విన్ కానన్**

3. భూమిపై పుట్టే ప్రతి బిడ్డా ఆర్థికంగా నర కాన్ని పెంపొందించేవాడవుతాడు అన్నది?

**జ:మాల్థస్**

4. జననాల రేటు ఎక్కువగా ఉండడానికి
కారణం?

**జ:బాల్య వివాహాలు, సాంఘిక కట్టుబాట్లు, నిరక్షరాస్యత**

5. కుటుంబ నియంత్రణ శాఖను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసిన సంవత్సరం?

**జ:1966**

6. నూతన జనాభా విధానం-2000ను ఏ కమిటీ సిఫారసుల మేరకు అమలు చేశారు?

**జ:ఎం.ఎస్.స్వామినాథన్**

7. జనాభా పరిమాణం కాలక్రమంగా ఎలా మార్పు చెందుతుంది, ఆర్థికాభివృద్ధిపై ఆయా మార్పుల ప్రభావం ఏ విధంగా ఉంటుందో తెలిపే సిద్ధాంతం?

**జ:జనాభాపరిణామ సిద్ధాంతం**

8. కుటుంబ నియంత్రణను తప్పనిసరి చేసే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఏ జాతీయ జనాభా విధానం ద్వారా కల్పించారు?

**జ:1976 జాతీయ జనాభా విధానం**

9. కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని ప్రాధాన్యతా రంగాల్లో చేర్చి, జనాభా పెరుగుదలను అరికట్టడా నికి ఏ ప్రణాళికలో చర్యలు తీసుకున్నారు?

**జ:8 వ ప్రణాళిక**

10. 1991లో జనాభా పెరుగుదలను అరికట్ట డానికి అనుసరించాల్సిన వ్యూహాన్ని రచిం చడానికి ఏర్పాటైన కమిటీకి అధ్యక్షులు?

**జ:కరుణాకరన్**

11. 1951-81 మద్యకాలంలో జనాభా వృద్ధి తీరును ఏ విధంగా వర్ణించొచ్చు?

**జ:శీఘ్రవృద్ధి స్థితి**

12. కుటుంబ నియంత్రణ కోసం 12 అంశాల కార్యాచరణ ప్రణాళికను ఏ ప్రణాళికలో రూపొందించారు?

**జ:8వ ప్రణాళిక**

13. భారత్‌లో అధికార యంత్రాంగం కేంద్రీ కృత విధానం వల్ల జనాభా స్థిరీకరణకు అవరోధాలుఏర్ప డుతున్నాయని పేర్కొన్న వారు?

**జ:షారీన్ ఎల్ కాంప్**

14. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా కుటుంబ నియంత్రణ అమలు పర్యవేక్షించే బాధ్యతను పంచాయతీ వ్యవస్థకు ఇచ్చారు?

**జ:73వ రాజ్యాంగ సవరణ**

15. 2001 నుంచి 2011 మధ్యకాలంలో దేశంలో పెరిగిన జనాభా?

**జ:181 మిలియన్లు**

16. 2011 లెక్కల ప్రకారం పురుషుల్లో అక్షరాస్యత? **జ: 82. 14 శాతం**

17. 2011 లెక్కల ప్రకారం అక్షరాస్యతలో స్త్రీ పురుషుల మధ్య తేడా?

**జ:16.68 శాతం**

18. నేషనల్ కమిషన్ ఆన్ పాపులేషన్ అధ్యక్షుడు ఎవరు?

**జ:ప్రధానమంత్రి**

19. 10 ప్రణాళికలో జనాభా నియంత్రణ కోసం ప్రభుత్వం చేసిన వ్యయం?

**జ:₹ 27,125 కోట్లు**

20. 'నేషనల్ కమిషన్ ఆన్ పాపులేషన్ 'లో సభ్యుల సంఖ్య?

**జ:44 మంది**

21. జాతీయ జనాభా స్థిరీకరణ నిధిని ఏ పేరుతో పిలుస్తారు?

**జ:జన్ సంఖ్యా స్థిరతా కోష్**

22. 13వ ఆర్థిక సంఘం సిఫారసు ప్రకారం కేంద్ర నుంచి రాష్ట్రాలకు లభించే పన్నుల వాటాలో భాగంగా ఆయా రాష్ట్రాల్లో జనాభా అంశానికి ఎంత మేర వెయిటేజీ ఇచ్చారు?

**జ:25 శాతం**

23. 1951లో భారత్‌లో అక్షరాస్యత శాతం?

**జ:18.33 శాతం**

24. జనాభా విభాజిక సంవత్సరం?

**జ:1921**

25. ప్రపంచంలో అధిక జనాభా ఉన్న ఖండం?

www.sakshieducation.com

**జ:ఆసియా**

26. 2011 లెక్కల ప్రకారం జనాభా పెరుగు దల తక్కువగా ఉన్న రాష్ట్రం?

**జ:నాగాలాండ్**

27. 2001-11 మధ్య జనాభా దశాబ్ద వృద్ధి రేటు?

**జ:17.64 శాతం**

28. 2011 లెక్కల ప్రకారం దేశంలో అధిక జనాభా ఉన్న జిల్లా?

**జ:థానే**

29. 1881 నుంచి 1921 మధ్య కాలంలో జనాభావృద్ధి తీరును ఎలా వర్ణించొచ్చు?

**జ:నిశ్చల జనాభా స్థితి**

30. ప్రపంచంలో తక్కువ జనాభా ఉన్న ఖండం?

**జ:ఆస్ట్రేలియా**

31. భారత్‌లో శిశు మరణాల రేటు అధికంగా ఉండటానికి ముఖ్య కారణం?

**జ:పౌష్టికాహారలోపం**

32. జనాభా స్థిరీకరణ ఏ సంవత్సరం నాటికి సాధించాలని నూతన జనాభా విధానం- 2000 లక్ష్యంగా తీసుకుంది?

**జ:2046 నాటికి**

33. ప్రపంచంలో స్త్రీ- పురుష నిష్పత్తి అధికంగా ఉన్న దేశం? **జ: రష్యా**

34. 2011 లెక్కల ప్రకారం భారత్‌లో స్త్రీ పురుష నిష్పత్తి?

**జ:940:1000**

35. 2011లో జనసాంద్రత అధికంగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతం? **జ: ఢిల్లీ**

36. 2011లో జనసాంద్రత అధికంగా ఉన్న రాష్ట్రం?

**జ:బీహార్**

37. ఐక్యరాజ్యసమితి అంచనా ప్రకారం 2050 నాటికి ప్రపంచ జనాభా ఎంత ఉండొచ్చు?

**జ:920 కోట్లు**

38. 2011 లెక్కల ప్రకారం ఏ దేశాల మొత్తం జనాభా భారతదేశ జనాభాకు సమానం?

**జ:అమెరికా, బ్రెజిల్, ఇండోనేసియా, పాకిస్థాన్, బంగ్లాదేశ్, జపాన్**

39. NSSO 61వ రౌండ్ అంచనా ప్రకారం దేశంలో OBCలు మొత్తం జనాభాలో?

SAKSHI

www.sakshieducation.com

**జ:40.94 శాతం**

40. NSSCO 61వ రౌండ్ అంచనా ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో నివసించే జనాభా?

**జ:74.68 శాతం**

41. కేంద్ర గణాంక సంస్థ, నేషనల్ శాంపుల్ సర్వేలను విలీనం చేసి ఏ పేరుతో పిలుస్తున్నారు?

**జ:నేషనల్ స్టాటిస్టికల్ ఆర్గనైజేషన్**

42. 2007-08లో దేశంలో ప్రతి వెయ్యి జనాభాకు జనన రేటు?

**జ:22.8**

43. 2007-08లో దేశంలో ప్రతి వెయ్యి జనాభాకు మరణ రేటు?

**జ:7.4**

44. ప్రపంచ జనాభాలో అమెరికా జనాభా వాటా? **జ: 4.5 శాతం**

45. 2026 నాటికి 15 నుంచి 60 ఏళ్ల వయోవర్గం జనాభా వాటా మొత్తం జనాభాలో ఎంత ఉండొచ్చని అంచనా?

**జ:64.3 శాతం**

46. 2026 నాటికి శిశు మరణాల రేటు ఎంత ఉండొచ్చని అంచనా?

**జ:ప్రతి వెయ్యి జనాభాకు 40 మంది**

47. 2001-26 మధ్య జనాభా వృద్ధి ఏ రాష్ట్రంలో తక్కువగా ఉంటుందని అంచనా?

**జ:తమిళనాడు**

48. 2012 నాటికి ప్రసూతి మరణాలు ప్రతి లక్ష జనాభాకు ఎంతవరకు తగ్గించాలని జాతీయ ఆరోగ్య మిషన్ లక్ష్యం?

**జ:100**

49. ప్రపంచ Gender Gap ర్యాంకింగ్‌లో భారత్ స్థానం 2010లో? **జ: 112**

50. ప్రపంచంలో Gender Gap అధికంగా ఉన్న దేశం 2011లో?

**జ:ఐస్‌లాండ్**

51. 2011లో కేరళలో స్త్రీ-పురుష నిష్పత్తి?

**జ:1084 :1000**

52. 2011 గణాంకాల ప్రకారం తక్కువ జనాభా ఉన్న రాష్ట్రం?

**జ:సిక్కిం**

53. 2011లో అధిక జనాభా ఉన్న రాష్ట్రాల్లో బీహార్ స్థానం? **జ: 3**

54. 2011లో అత్యల్ప జనాభా ఉన్న కేంద్రపాలిత ప్రాంతం

**జ:లక్షద్వీప్**

55. 2011గణాంకాల సేకరణలో భాగంగా ప్రతి వ్యక్తిపై చేసిన సగటు వ్యయం?

**జ:₹ 18.19పైసలు**

56. కేరళ తర్వాత స్త్రీ–పురుష నిష్పత్తి 2011లో ఏ రాష్ట్రంలో ఎక్కువ?

**జ:పాండిచ్చేరి**

57. స్త్రీ పురుష నిష్పత్తి అత్యల్పంగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతం 2011లో?

**జ:డామన్ అండ్ డయ్యూ**

58. Child Sex- Ratio 2011లో ఏ రాష్ట్రంలో ఎక్కువ? **జ: మిజోరాం**

59. అక్షరాస్యత తక్కువగా ఉన్న రాష్ట్రం 2011లో? **జ: బీహార్**

60. 2026 నాటికి 65 ఏళ్లు పైబడిన జనాభా ఎంతవరకు ఉండొచ్చని అంచనా?

**జ:116 మిలియన్లు**

61. 2011గణాంకాల ప్రకారం అత్యల్ప జనసాంద్రత ఉన్న రాష్ట్రం?

**జ:అరుణాచల్ ప్రదేశ్**

**2008 గ్రూప్-2లో అడిగిన ప్రశ్నలు**

1. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ నియంత్రణ అతి తక్కువ ప్రభావం చూపడానికి కారణం?

**జ:సాంఘిక పురాతన భావం, మానసిక లక్షణాలు**

2. అతి తక్కువ లింగ నిష్పత్తి ఉన్న రాష్ట్రం?

**జ:హర్యానా**

SAKSHI